బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ప్రతాప్‌రెడ్డి

రాయికల్, ఏప్రిల్ 15 : ఇటిక్యాల బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా వెలుమల ప్రతాప్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన్ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మరి పెల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొల్లూరి వేణు, ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు పోతుగంటి శ్రీనివాస్, కండ్లి కనకయ్య, కార్యదర్శి చంద్రకంటి రవీందర్ పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ

పెగడపల్లి , ఏప్రిల్ 15: మండలంలో చేపట్టిన 14 విడుత ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ చేపడుతున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామాల్లో చేపట్టిన ఉపాధి పనులపై తనిఖీ బృందాలు మంగళవారం నుంచి పూర్తి స్థాయిలో పరిశీలన జరుపుతాయని చెప్పారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఇక్కడ ఎంపీవో మహేందర్, ఈజీఎస్ ఏపీవో అనిల్‌కు మార్, ఎస్సార్పీ సురేందర్‌బాబు, ఈసీ రమాపతి, టీఏలు రాజేశం, నాని పాల్గొన్నారు.

అన్నదానం

జగిత్యాల, ఏప్రిల్ 15: జిల్లా కేంద్రం లో జగిత్యాల జిల్లా గోపా ఆధ్వర్యంలో సంస్థ ఆవిర్భావ వారోత్సవాల్లో భాగం గా అనాథ వృద్ధులకు అన్నదానం చేశా రు. గాయత్రి విశ్వకర్మ ఆనాథ వృద్ధాశ్రమం లో ఈ కార్యక్రమం చేపట్టారు. జిల్లా గోపా అధ్యక్షుడు దుర్గపు రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అం బటి రాజయ్య గౌడ్, కోశాధికారి గుర్రం సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు దుర్గపు శ్రీనివాస్ గౌడ్, బాలుసాని సత్తయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గొల్లపల్లి రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే తెలంగాణకు న్యాయం

- అభివృద్ధి కోసం బాజిరెడ్డిని గెలిపించాలి
- రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేశ్‌రెడ్డి
- సారంగాపూర్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం
- హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

మాట్లాడుతున్న నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, వేదికపై సురేశ్‌రెడ్డి

సారంగాపూర్, ఏప్రిల్15: 'బీఆర్ఎస్‌తోనే తెలంగాణకు న్యాయం జరుగుతుంది. పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక కోసం నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డికి పట్టం కట్టాలి.' అని రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేశ్‌రెడ్డి ఉద్ఘాటించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ప్రజలు అబద్ధపు హామీలను నమ్మి కాంగ్రెస్‌ను గెలిపిస్తే, నాలుగు నెలల్లోనే నట్టేట ముంచిందని మండిపడ్డారు. సారంగాపూర్‌లోని ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేశ్‌రెడ్డి మాట్లాడుతు తెలంగాణలో బీఆర్ఎస్ ఓడిపోవడంపై దేశవ్యాప్తంగా చర్చ నడుస్తుందన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసిన ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టంగట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఎంపీ అర్వింద్ ఎన్ని సార్లు పార్లమెంట్‌లో నిజామాబాద్ అభివృద్ధిపై చర్చ చేశారో చెప్పాలన్నారు. పసుపు బోర్డు పై బిల్లు పెట్టామని వచ్చే జూన్‌లో రాజ్యసభలో చర్చ జరుగుతుందని అబద్ధాలు చెప్పారన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 30ఏండ్లలో చేసిన అభివృద్ధిని బీఆర్ఎస్ ఐదేండ్లలోనే చేసి చూపిందన్నారు. అన్ని కుల సంఘాలు, పెంబట్ల దుబ్బరాజన్న ఆలయ అభివృద్ధికి పెద్దమొత్తంలో నిధులు మంజూరు చేశామని గుర్తుచేశారు. కేసీఆర్ పాలనలో మిషన్‌కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్ట్, 24గంటల కరెంట్ ఇలా అనేక పథకాలు చేపట్టామన్నారు. బీఆర్ఎస్ సర్కారు చేసిన అభివృద్ధిని గడపగడపకూ తీసుకెళ్లి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కార్యకర్తలను కోరారు. బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ 2014 తర్వాత తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ నాయకత్వంలో రైతాంగం అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్ 420 హామీలతో ప్రజలను మోసం చేసిందన్నారు. రేవంత్‌రెడ్డి చంద్రబాబు అనుచరుడు ఇప్పుడున్నది డూప్లికేట్ కాంగ్రెస్ అని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీగా నిరుద్యోగుల కోసం చేసింది ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. ఎంపీ అర్వింద్ అభివృద్ధిని విస్మరించి ప్రగల్భాలు పలుకుతూ ప్రజలను నమ్మించేందుకు యత్నిస్తున్నాడని దుయ్యబట్టారు. తనకు ఎంపీగా ఒక్క అవకాశం ఇస్తే ప్రజల కష్టాలను తీరుస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్‌రెడ్డి, వైస్ఎంపీపీ సొల్లు సురేందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుర్రాల రాజేందర్‌రెడ్డి, నాయకులు జోగిన్‌పెల్లి సుధాకర్‌రావు, రవీందర్‌రావు, మల్లేశం, బాపిరాజు, గంగాధర్ పాల్గొన్నారు.

కోరుట్ల బీజేపీలో ముసలం

- బూత్ లెవల్ అధ్యక్షుల తొలగింపుపై భగ్గుమన్న నాయకులు

మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కోరుట్ల, ఏప్రిల్ 15: కోరుట్ల బీజేపీలో ముసలం రేగింది. ఎన్నో ఏళ్లుగా పార్టీలో పని చేస్తున్నతమను కాదని కొత్తగా ఇతర పార్టీల్లోంచి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని ఆ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. పట్టణంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీలో క్రమశిక్షణతో పని చేస్తూ బూ త్ లెవెల్ అధ్యక్షులుగా కొనసాగుతున్నామన్నా రు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో మమ్మ ల్ని తొలగించడం ఆక్షేపణీయమన్నారు. దీని పై బీజేపీ పట్టణాధ్యక్షుడు, అసెంబ్లీ కన్వీనర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు చెందిన వారిని బూత్ కమిటీ అధ్యక్షులుగా, కో ఆర్డినేటర్లుగా నియమిస్తూ ఇతర పార్టీలతో లోపాయకారిగా పని చేస్తున్నారని ఆ రోపించారు. కొత్తగా చేరిన వారు ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోమని హె చ్చరించారు. స్వలాభం కోసం పార్టీని నాశనం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇక్కడ నాయకులు నవీన్, శ్రీనివాస్, అశోక్, నర్సయ్య, లక్ష్మీనారాయణ ఉన్నారు.

నేడు ముఖ్య కార్యకర్తల సమావేశం

సారంగాపూర్, ఏప్రిల్15: బీర్‌పూర్‌లోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మండపంలో మంగళవారం బీఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు నారపాక రమేశ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ మీటింగ్‌కు నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, ముఖ్య నాయకులు హాజరుకానున్నారని తెలిపారు.

కొనసాగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు

జగిత్యాల: విన్యాసాలు ప్రదర్శిస్తున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది

మెట్‌పల్లి,ఏప్రిల్15:అగ్నిమాపక వారోత్సవాలు కొనసాగుతున్నాయి. రెండో రోజు సోమవారం మెట్‌పల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్, ఆర్టీసీ డిపో కూడలిలో అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పే తీరుపై ప్రదర్శించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదం జరిగితే చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. స్థానిక అగ్నిమాపక కేంద్రం అధికారి మల్లికార్జునయాదవ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

జగిత్యాల ఏప్రిల్ 15: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జగిత్యాలలో సోమవారం అగ్ని ప్రమాదాల నివారణపై సిబ్బంది మాక్ డ్రిల్ చేసి అవగాహన కల్పించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆసక్తిగా తిలకించారు. ఇక్కడ అగ్నిమాపకశాఖ సిబ్బంది ఉన్నారు.

నేడు రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్

గొల్లపల్లి, ఏప్రిల్ 15: గొల్లపల్లి మండలంలోని రైతు వేదికల్లో నేడు 10 గంటలకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ఉన్నట్లు ఏవో కరుణ తెలిపారు. నేల యొక్క సేంద్రియ కర్భనం పెంచే పద్ధతులపై వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు నేరుగా రైతులతో మాట్లాడే వీలుంటుందన్నారు. కొయ్యలు పొలంలో దున్నడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించి, వారి సందేహాలు నివృత్తి చేస్తారని వివరించారు. రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు

పెగడపల్లి: కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులకు సూచనలిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

పెగడపల్లి , ఏప్రిల్ 15: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందిపెడితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ రాంబాబు హెచ్చరించారు. సోమవారం బతికపల్లి, రాములపల్లి పరిధిలోని రాంనగర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధా న్యాన్ని కేంద్రాలకు తీసుకొచ్చిన రైతులకు సీరియల్ నంబర్లను కేటాయించి తూకం వేయాలని సూచించారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను వెంట వెంటనే రైస్ మిల్లులకు పంపించడంతో పాటు, డాటా ఎంట్రీని సక్రమంగా చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. తహసీల్దార్ శ్రీనివాస్, జిల్లా మా ర్కెటింగ్ మేనేజర్ హాథీరావు, పౌరసరఫరాల డీటీ శ్రీనివాస్, మండల సెర్స్ ఏపీఎం సమత, ఆర్ఐ శ్రీనివాస్, సీసీ స్వామి ఉన్నారు.

సెంటర్ల సందర్శన

మల్యాల, ఏప్రిల్ 15:మల్యాల, ముత్యంపేటని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జగిత్యాల అదనపు కలెక్టర్ రాంబాబు సందర్శించారు. ధాన్యం కొనుగోళ్లు, సెంటర్లలో కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. నిర్ణీత తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే తూకం వేసి మిల్లులకు తరలించాలన్నారు. ఎండ తీవ్రత పెరిగిన నేపథ్యంలో సెంటర్లలో నీడ, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట మల్యాల తహసీల్దార్ మనీందర్, సివిల్ సప్లయ్ నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ స్వామి, ఆర్ఐ తిరుపతి, ఏఎంసీ కార్యదర్శి వరలక్ష్మి, సూపర్‌వైజర్ శ్రీదేవి ఉన్నారు.

దళారులకు అమ్మద్దు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 15 : రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్మవద్దని ఏవో దీపిక సూచించారు. నిర్ణీత ప్రమాణాల మేరకు కొనుగోలు కేంద్రాలకు తెచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. సోమవారం అమ్మక్క పేటలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల మేలు కోసమే ప్రభుత్వం ధాన్యం సెంటర్లను ప్రారంభించిందన్నారు. అంతకుముందు సెంటర్‌లో మ్యాచర్ మిషన్ ద్వారా వడ్లను తేమశాతం పరిశీలించారు. ఇక్కడ ఏఈవో నరేశ్, రైతు రవికాంత్‌రెడ్డి ఉన్నారు.

పసుపు ధర రూ.14,506

మెట్‌పల్లి,ఏప్రిల్15:మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం పసుపు ధరలు నిరాశను మిగిల్చాయి. పసుపు కాడి రకానికి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 14,506, కనిష్ఠంగా రూ3,002, గోళకు గరిష్ఠంగా రూ. 13,339, కనిష్ఠంగా రూ.6,666, పసుపు చూరకు గరిష్ఠంగా రూ.11,805, కనిష్ఠంగా రూ. 7,499 ధర పలికింది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మార్కెట్‌లో 27154 క్వింటాళ్ల పసుపు కొనుగోలు జరిగిందని మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనా రెడ్డి తెలిపారు.

నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

కోరుట్ల, ఏప్రిల్ 15: పట్టణంలోని కౌండిన్య గౌడ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ఎల్లమ్మ ఆలయంలో సంఘం అధ్యక్షుడిగా తొడేటి విజయ్‌కుమార్‌గౌడ్, కోశాధికారిగా పోతుగంటి వెంకటేశం గౌడ్, సభ్యులుగా బట్టు సత్యంగౌడ్, గంగాధరి రాజేంద్రప్రసాద్, తొడేటి శంకర్‌గౌడ్, సురేశ్‌గౌడ్, శేఖర్ గౌడ్, అశోక్‌గౌడ్, రవిగౌడ్, ప్రభాకర్ గౌడ్ ప్రమాణం చేశారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు అభినందించారు.

సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్15: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సచివాలయం పక్కనే ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ముఖ్యమంత్రి కనీసం పూలమాల వేయకపోవడం ఆయన అహంకారానికి నిదర్శనమని, వెంటనే దళిత సమాజానికి సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం హుజూరాబాద్‌లోని తన నివాసంలో మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మీద ఉన్న గౌరవంతో కేసీఆర్ ప్రభుత్వం సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిందని, అలాగే 125 అడుగుల భారీ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. అంబేద్కర్ జయంతి రోజు దేశంలోనే ఎత్తైన ఆయన విగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం అలంకరణ కూడా చేయించకపోవడం బాధాకరమన్నారు. అంబేద్కర్‌కు జరిగిన అవమానానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. దళితుల ఆత్మగౌరవం కన్నా పదవి ఎక్కువైందా? అని ప్రశ్నించారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ వెంటనే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై గౌరవం లేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన పేరు పెట్టిన సచివాలయంలో ఎలా కూర్చుంటున్నారో చెప్పాలన్నారు. దళిత సమాజాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని, పార్లమెంట్ ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు.

19 నుంచి డిగ్రీ ఆరో సెమిస్టర్ పరీక్షలు

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 15: ఈ నెల 19 నుంచి డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఆరో సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారులు ఆదేశాలు జారీ చేశారని వీఎస్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీఎన్ హనుమకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటలకు చేరుకోవాలని సూచించారు.

ట్రాక్టర్ చోరీ కేసులో నలుగురి అరెస్ట్

- నిందితుల్లో ఒకరు మైనర్
- వివరాలు వెల్లడించిన జగిత్యాల డీఎస్పీ రఘుచందర్

నిందితుల అరెస్ట్ చూపి వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రఘుచందర్

మల్యాల, ఏప్రిల్ 15: ట్రాక్టర్ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. నలుగురు నిందితులను సోమవారం అరెస్ట్ చేశారు. మల్యాల ఠాణాలో జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టి సీఐ నీలం రవి, ఎస్ఐ అబ్దుల్ రహీంతో కలిసి వివరాలు వెల్లడించారు. మండలంలోని రాజారాం గ్రామానికి చెందిన గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి తన ఇంటి వద్ద నిలిపి ఉంచిన ట్రాక్టర్ ఏప్రిల్ 7 అర్ధరాత్రి చోరీకి గురైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మల్యాల పోలీసులు విచారణ చేపట్టారు. ఈక్రమంలో నిర్మల్ జిల్లా కడెం మండలం అల్లంపల్లికి చెందిన సింగారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పెంబిరాజు, మరో బాలుడితో పాటూ ఉట్నూర్ మండలం షామ్‌నగర్‌కు చెందిన గొర్రె మధుకర్ కొండగట్టులోని అటవీ ప్రాంతంలో ట్రాక్టర్‌ను దాచేందుకు వెళ్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా తమకు వ్యవసాయం, కూలీ పనిద్వారా వచ్చే ఆదాయం సరిపోకపోవడంతోనే దొంగతనాలకు అలవాటు పడ్డామని చెప్పారు. ఈ క్రమంలోనే వల్లంపల్లి గ్రామం నుంచి జగిత్యాలకు బైక్‌పై వచ్చి రెక్కీ నిర్వహించడంతో పాటూ రాత్రి పూట రాజారాంలో ట్రాక్టర్‌ను దొంగిలించినట్లు నేరం ఒప్పుకున్నా రన్నారు. చోరీ చేసిన ట్రాక్టర్ ట్రాలీ రంగులు మార్చి, ఇంజిన్ పరికరా లు విడదీసి మార్కె ట్లో అమ్మి సొమ్ము చేసుకునేందుకు ట్రాక్టర్‌ను స్వగ్రామానికి తరలిస్తుండగా పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి బైక్, ట్రాక్టర్, ట్రాలీ, మూడు మొబైల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ తెలిపారు. కాగా, సింగారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పెంబిరాజు, గొర్రె మధుకర్‌పై ఇప్పటికే గుడిహత్నూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు ఉన్నాయన్నారు. ఎస్సీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కేసు ఛేదించిన మల్యాల సర్కిల్ పోలీసులకు రివార్డులు సైతం అందజేస్తామన్నారు. ఇక్కడ పోలీసు సిబ్బంది మల్లారెడ్డి, ప్రసాద్, మహేందర్, నర్సింగరావు తదితరులు ఉన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం

కోరుట్ల, ఏప్రిల్ 15: పట్టణంలోని చిన్న తోట వాడలో తాళం వేసి ఉన్న ఇంటిలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం..స్థానిక చిన్న తోట వాడలో నివాసం ఉంటున్న గాండ్లోజి ప్రవీణ్ ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో కలిసి తమ బంధువుల ఇంటికి శుభకార్యానికి వెళ్లారు. సోమవారం ఇంటికి వచ్చి చూడగా తలుపుకు వేసిన తాళం పగులగొట్టి ఉంది. బీరువా తెరిచి ఉండడం వస్తువులు చిందర వందర పడి ఉండడంతో అనూమా నం వచ్చి పోలీసులకు సమాచారం అందించారు. బీరువాలో దాచిన 4 గ్రాముల బంగారం, రూ. 15 వేల నగదు అపహరణకు గురైనట్లు గుర్తించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు క్లూస్ టీమ్‌తో వేలి ముద్రలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మట్టిని తరలిస్తున్న ఎనిమిది టిప్పర్ల పట్టివేత

మల్యాల, ఏప్రిల్ 15: మూడు, నాలుగు రోజులుగా బల్వంతాపూర్ శివారులోని ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఓ రైతుకు చెందిన పట్టా భూమి నుంచి కొందరు అక్రమార్కులు మట్టిని తరలిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం మల్యాల సీఐ నీలం రవి, ఎస్ఐ అబ్దుల్ రహీం ఏకకాలంలో ఎనిమిది టిప్పర్లను పట్టుకొని ఠాణాకు తరలించారు. ఈ వ్యవహారానికి బాధ్యుడైన భారతపు శేఖర్‌పై కేసు నమోదు చేశామని పోలీసులు వెల్లడించారు.

పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ దివాకర

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దివాకర

జగిత్యాల, ఏప్రిల్ 15: మొదటి ప్రాధాన్యతగా పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ దివాకర అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు, బాధ్యతలు, చేపట్టే పనుల పై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దివాకర మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అనుమతితో తీర్మానం చేసి కలెక్టర్ అనుమతితో పనులు చేపట్టాలన్నారు. ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎంఈవోలు, అసిస్టెంట్ ఇంజినీర్లు కమిటీ తీర్మానం మేరకు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. తాగునీరు , టాయిలెట్స్, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా డీఆర్డీవో, సీఈవో, డీఈవో, డీపీవో పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

గ్రాడ్యుయేషన్ డేలో టీచర్లు, చిన్నారులు

మల్యాల. ఏప్రిల్ 15 : మండలంలోని మద్దుట్ల పంచాయితీ పరిధిలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి వాణీశ్రీ మాట్లాడు తూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం పెట్టడంతో పాటూ విద్యాబుద్ధు లు సైతం నేర్పిస్తున్నామన్నారు. కార్యక్రమం లో సూపర్‌వైజర్ రాజశ్రీ, అంగన్‌వాడీ టీచ ర్లు స్వరూప, అనురాధ, జలజ పాల్గొన్నారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి

మారుతీనగర్ (మల్లాపూర్),ఏప్రిల్ 15 : రైతులు ఆరుగాలం పండించిన పంటల దిగుబడిని పొందేందుకు దృష్టి సారించాలని ఏఈవో సాయిప్రియ సూచించారు. సోమవారం మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో వరి కోత కోసే సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. ఇక్కడ రైతులు కొత్తపెల్లి రవితేజ, గడ్డం రాజ్‌కుమార్ శేఖర్, జలంధర్ తదితరులు ఉన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో స్కూల్ కరస్పాండెంట్, ఉపాధ్యాయులు

గైడియల్ ఒలింపియాడ్‌లో విద్యార్థుల సత్తా

కోరుట్ల, ఏప్రిల్ 15: పట్టణంలోని గౌతమ్ హైస్కూల్ విద్యార్థులు ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి గైడియల్ ఒలింపియాడ్ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించిన జోబియా సబీన్, షేక్ ఫైజన్, ఆరీబాహనూన్, షీజా ఆనమ్, నక్క రుషేంద్ర, అయోషా ఫిరోదోస్, జోబియా సబీన్, జువేరియా బతుల్ అవార్డులు సాధించారు. వీరిని స్కూల్ కరస్పాండెంట్ ఎంఏ గఫార్, చైర్మన్ కిజర్, జాయింట్ సెక్రటరీ అప్రోజ్, ప్రిన్సిపాల్ గోపి మారసి, క్రిస్టినా అభినందించారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు

మారుతీనగర్,ఏప్రిల్ 15: మెట్‌పల్లికి చెందిన కార్పెంటర్ శ్రీరామ్‌రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం మెట్‌పల్లి విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం, హిందూ సేనా పాతబస్తీ సభ్యులు స్థానిక సంఘ భవనంలో నిరుపేద కుటుంబానికి రూ.40వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్ పేపర్లు అందజేశారు. ఇక్కడ సంఘం అధ్యక్షుడు చంద్రయ్య, లక్ష్మణ్, వెంకటస్వామి, అంజ య్య, హనుమాండ్లు, లక్ష్మణ్, శ్రీధర్‌చారి, గోవర్ధన్, దామోదర్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత

నగదు అందజేస్తున్న మల్లారెడ్డి

పెగడపల్లి, ఏప్రిల్ 15: మండలంలోని లింగాపూర్‌కు చెందిన మాజీ సర్పంచ్ శంకర్ కుటుంబానికి రూ.5వేలు, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ అదే గ్రామానికి చెందిన చెనాల్ల క్రిస్టోఫర్‌కు రూ.వేల ఆర్థిక సాయాన్ని నర్సింహునిపేటకు చెందిన రైతు సంఘం నాయకుడు సం